


# మీ ప్రేమను మరువను..

## గడిచిన ఐదేళ్లలో నేను, నా భార్య, నా కుమార్తెలు మీకు తోడుగా ఉన్నాం..

- రాబోవు కాలంలో మరింత అండగా ఉంటాము..
- పాలేరును అన్ని విధాలా అభివృద్ధి చేస్తాను..
- ఎన్నికల అనంతరం నియోజకవర్గానికి దళితబంధు అమలు చేసుకుందాం..
- పాలేరు ప్రజలతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి
- దానవాయిగూడెంలో కందాళకు అపూర్వ స్వాగతం..

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఆలోచించండి ప్రజాలరా గత ఐదేళ్ల నుండి నేను, నా భార్య, నా కుమార్తెలు మీకు తోడుగా వున్నాం.. మీ ప్రతి కష్టంలోనూ తోడుగా నిలిచాం.. మీ కన్నీళ్లను పంచుకు న్నాం.. బాధల్లో భరోసాగా నిలిచాం... రాబోవు కాలంలో మరింతగా తోడుంటాం.. ప్రతీ డివిజన్ అభివృద్ధికి నా వంతుగా కృషి చేస్తా, వచ్చే వర్షాకాలం లోపు సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించే బాధ్యత నాదని పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. అంతేకాదు నాయకుడంటే ప్రజల్లో ఉండాలి. ప్రజలతో ఉండాలి.. డబ్బు సంచులతో వలసొచ్చినంత మాత్రాన ప్రజలు ఓట్లేయరు.. నమ్మరు..నేను ఈ గడ్డపై పుట్టిన వాడిని, మీ వాడిని, మీరు నాపై చూపిస్తున్న ప్రేమకు ఇంకా మీకు పదేండ్లు సేవ చేయాలని ఆశపడుతున్నాను.. మీ ప్రేమను ఎన్నటికీ మరువను.. పాలేరును అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందాం.. ఎన్నికల అనంతరం పాలేరు నియోజకవర్గంలో దళిత కుటుంబాలకు ప్రతిష్టాత్మకమైన దళితబంధు పథకా న్ని అమలు చేసుకుందామని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి పాలే రు ప్రజలకు అభయం ఇచ్చారు. ఆదివారం నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, ప్రాంతాల్లో పర్యటించిన బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశిం చి ప్రసంగించారు. ప్రధానంగా రామన్నపేట డివిజన్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన పాలేరు నియోజకవర్గ పార్టీ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారానికి డివిజన్‌కి విచ్చేసిన సందర్భంగా నాకు అపూర్వ స్వాగతం పలికిన గ్రామస్థులకు, బిఆర్ఎస్ నాయకులకు కందాళ తన హృద య పూర్వక ధన్యవాదాలు తెలిపారు. నాయకుడు అంటే ప్రజల్లో ఉండాలి, మీరు పిలి స్తే పలికేలా ఉండాలి అని తెలిపారు. ఈ డివిజన్‌ను కొన్ని కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేయడం జరిగిందని గుర్తు చేశారు. నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయి, వాటిని కూడా పరిష్కారం చేస్తామని తెలిపారు. అలాగే మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మ్యానిపేస్టో అన్ని వర్గాల వారికి మేలు చేకూర్చుతుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి, నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు.



### దళితుల పూర్తి మద్దతు ఎమ్మెల్యే కందాళకే: దళిత నాయకులు

పాలేరు నియోజకవర్గాన్ని దళిత బంధు పైలట్ ప్రాజెక్టు గా ప్రత్యేక చొరవ తీసుకొని ఎంపిక చేసినందుకు గాను పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డిని ఆదివారం నియోజకవర్గం లోని దళిత నా యకులు ఖమ్మం సాయి గణేష్ నగర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా దళిత నాయకుల పూర్తి మద్దతు ఎమ్మెల్యే కందాళ కే అన్ని తెలియజేశారు. ఖమ్మం సాయి గణేష్ నగర్ క్యాంప్ కార్యాలయంలో తిరుమలాయపాలేం మండలం హాస్నాబాద్ గ్రామానికి చెందిన బీజేపీ దళిత మోర్చ్య మండల అధ్యక్షుడు యాతకాల నాగేశ్వరరావు, కాసిమల్ల శ్రీకాంత్, మాగి ఉపేందర్, రమేష్, నరేష్, జశ్వంత్‌తో పాటుగా 13 కుటుంబాలు పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ లోకి చేరారు.

### దానవాయిగూడెం డివిజన్ వాసుల ఘన స్వాగతం..

దానవాయిగూడెం డివిజన్‌లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డికి స్థానికులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కందాళ మాట్లాడుతూ.. నా పై మీరు చూపిస్తున్న ఈ ప్రేమ, అభిమానానికి నాకింకా పదేళ్లు ఇలాగే సేవ చేయాలనిపిస్తుందన్నారు. ఈ సందర్భంగా స్థానికులు జై కందాళ జై జై కందాళ నినాదంతో మార్మోగింది. ఈ సందర్భంగా పలు కుటుంబాలను కందాళ ఉపేంద ర్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. గతంలో ఎవ్వరైనా ఈ డివిజన్ కి వచ్చారా, వస్తే ఎన్ని సార్లు వచ్చారు. ఆలోచించండి ప్రజాలరా గత ఐదేళ్ల నుండి నేను, నా భార్య, కుమార్తెలు మీకు తోడుగా వున్నాం డివిజన్ అభివృద్ధికి నా వంతుగా కృషి చేస్తా, వచ్చే వర్షాకాలంలోపు సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించే బాధ్యత నాదని అన్నారు.

**ఊరురా కందాళ అభిమానుల ప్రచారం..:** 4వ రోజు ఉదయం ఖమ్మం రూరల్ బిఆర్ఎస్ అధ్యక్షులు బెల్లం వేణుగో పాల్ ఆదేశాలతో మండలం లోని కోదాడ క్రాస్‌రోడ్, ఆటో నగర్, కార్తికేయ టౌన్ షిప్, గొల్ల గూడెం, శ్రీ సిటీ, బారుగూడెం, అరేంపులలో కందాళ గెలుపుకై కారు గుర్తు పై ప్రచారం చేసిన కందాళ అభిమానులు పాలేరు నియోజకవర్గం లోని ప్రతి ఒక్కరు పాలేరు బిడ్డ కందాళ ఉపేందర్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు.

